# News Update

# March 2026

Join for Development



గ్రంథాలయం

# పెందుర్తి పీఎం శ్రీ ఉన్నత పాఠశాలకు బుక్స్, టేబుల్స్, చైర్స్ వితరణ




13-03-2026
ఈ రోజు జేడీ ఫౌండేషన్ నిధులతో పెందుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో లైబ్రరీ కొరకు స్కూల్ ప్రధానోపాధ్యాయుని శ్రీమతి చిన్నమ్మాయి గారి అభ్యర్థన మేరకు లైబ్రరీకి కావలసిన బుక్స్, టేబుల్స్, చైర్స్, ఫౌండేషన్ చైర్మన్ శ్రీ వివి లక్ష్మీనారాయణ గారు మంజూరు చేయడం జరిగింది. ఈ రోజు ఉపాధ్యాయుల సమక్షంలో లైబ్రెరీలో వాటిని అందజేయడం జరిగింది. విద్యార్థులకు పుస్తక పఠనం అలవాటు చేసుకోవడం కొరకు పలు పాఠాశాలల్లో లైబ్రరీస్ ప్రారంభించడం జరిగిందని ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. ఈ అవకాశాన్ని తమ పాఠశాలకు ఇచ్చినందుకు ఉపాధ్యాయులు ఫౌండేషన్ చైర్మన్ శ్రీ వి వి లక్ష్మీనారాయణ గార్కి కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో జేడీ గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.









**భద్రాచలం**

# సీతారాముల కళ్యాణంలో 5 వేల మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ




27-03-2026: భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి సీతారాముల కళ్యాణ మహోత్సవాలను వీక్షించేందుకు భారీగా తరలివస్తున్న భక్తుల కోసం జెడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో మొత్తం 5 వేల మజ్జిగ ప్యాకెట్లను భక్తులకు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో భక్తులకు శీతలపానీయం అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ముఖ్యంగా దూర ప్రాంతాల నుంచి వచ్చే యాత్రికులకు ఇది ఎంతో ఉపశమనం కలిగించిందని పేర్కొన్నారు. దేవస్థానం పరిధిలో భాగంగా సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానానికి 2 వేల మజ్జిగ ప్యాకెట్లను అందజేయగా, ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలోని సాయిబాబా ఆలయం వద్ద మిగిలిన 3 వేల ప్యాకెట్లను భక్తులకు పంపిణీ చేశారు. భక్తులు కూడా ఈ సేవా కార్యక్రమాన్ని అభినందిస్తూ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు పండుగ సందర్భంగా భక్తులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని, భవిష్యత్తులో కూడా కొనసాగించాలని జెడి ఫౌండేషన్ ప్రతినిధులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జెడి ఫౌండేషన్ సభ్యులు కడాలి నాగరాజు, సాయిబాబా ఆలయ చైర్మన్ కొమ్మనపల్లి ఆదినారాయణ, ఆలయ కమిటీ సభ్యులు అబ్బినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.














**మహిళా దినోత్సవం**

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం




08-03-2026: ఈ రోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక 89 వార్డు సంతోష్ నగర్ కాలనీ శివారు ప్రాంతంలో జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జీవీఎంసీ హార్టీ కల్చర్ వారు సమకూర్చిన సపోటా, మామిడి, నేరేడు, సీతాఫలం తదితర పండ్ల జాతి మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సందర్భం ఏదైనా పర్యావరణ హితంగా నిర్వహించడమే ఫౌండేషన్ లక్ష్యం అని, మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉంటున్నారని పర్యావరణ పరిరక్షణలో కూడా ముందుండాలని వక్తలు ఈసందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో జేడీ గ్రూప్ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.










**మహిళా దినోత్సవం**

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం








## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

గోపాలపట్నం, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): జాతీ య మహిళా దినోత్సవ కార్యక్ర మాన్ని పురస్కరిం చుకుని జేడీ ఫౌండే షన్ ఆధ్వర్యంలో గ్రేటర్ పరిధి 89వ వార్డు కొత్తపాలెం లోని సంతోష్‌నగర్ కాలనీలో సోమవారం మొక్కలు నాటారు. కాలనీలోని పలు వీధుల్లో పండ్ల మొక్కలను ఫౌండేషన్ సభ్యులు నాటారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో గోపాలపట్నం జేడీ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.




మొక్కలు నాటుతున్న జేడీ ఫౌండేషన్ సభ్యులు




PRGI.NO.APTEL/25/A5332
భారత్ స్పందన
ఎడిటర్: కోట్యాడ శ్రీనివాస్
సెల్ : 8333936819, 7013884229
విలేకరులు కావాలి

## మహిళా దినోత్సవం వేళ.. పచ్చని పిలుపు!

## 89వ వార్డులో మొక్కలు నాటిన జేడీ ఫౌండేషన్



.గోపాలపట్నం:మార్చ్08(**భారత్ స్పందన**): అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక 89వ వార్డు సంతోష్ నగర్ కాలనీ శివారు ప్రాంతంలో ఆదివారం జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా నిర్వహించబడింది. ఏ వేడుకనైనా పర్యావరణ హితంగా జరుపుకోవడమే ఫౌండేషన్ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా ప్రతినిధులు చాటిచెప్పారు.ఈ కార్యక్రమం కోసం జీవీఎంసీ హార్టికల్చర్ విభాగం వారు ప్రత్యేకంగా సమకూర్చిన సపోటా, మామిడి, నేరేడు, సీతాఫలం వంటివివిధ రకాల పండ్ల జాతి మొక్కలను ఫౌండేషన్ సభ్యులు మరియు స్థానికులు కలిసి నాటారు.కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ..నేడు మహిళలు అన్ని రంగాల్లోనూ పురుషులతో సమానంగా, ఇంకా చెప్పాలంటే ఒక అడుగు ముందే ఉండి రాణిస్తున్నారని ప్రశంసించారు. అదే స్ఫూర్తితో పర్యావరణ పరిరక్షణలో కూడా మహిళలు భాగస్వాములు కావాలని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు.సందర్భం ఏదైనా సరే, సమాజానికి మేలు చేసేలా పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు చేపట్టడమే జేడీ ఫౌండేషన్ ఆశయమని వారు స్పష్టం చేశారు.





# వినూత్న ఆలోచన.. పర్యావరణ పరిరక్షణ

**ఐదు కార్యక్రమాలకు జేడీ ఫౌండేషన్ రూపకల్పన**

**సత్ఫలితాల సాధనతో సభ్యులకు ప్రశంసలు**

గోపాలపట్నం, న్యూస్‌టుడే : వినూత్న ఆలోచనలతో ప్రజల్లో చైతన్యం తెచ్చి పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్నారు గోపాలపట్నం జేడీ ఫౌండేషన్ సభ్యులు. వివిధ వ్యాపారాలు, ఉద్యోగాలు చేస్తున్న గోపాలపట్నానికి చెందిన 40 మంది ఆ ఫౌండేషన్‌లో సభ్యులుగా ఉండటం విశేషం. వారు చేపట్టిన కార్యక్రమాలు సత్ఫలితాలు ఇస్తుండటంతో పలువురి నుంచి ప్రశంసలు అందుకుంటున్నారు.

**1 బాక్సు ఛాలెంజ్..:** 'బాక్సు ఛాలెంజ్' కాన్సెప్ట్‌లో భాగంగా పశ్చిమ నియోజకవర్గంలోని మాంస దుకాణాలకు వెళ్లి మాంసం కొనుగోలు చేసే వినియోగదారుడు స్టీల్‌బాక్సును తెచ్చుకుంటే దుకాణదారుడు రూ.20 తగ్గించేలా ఒప్పించారు. అలాగే ఇళ్ల నుంచి బాక్సులు తెచ్చుకునే వారికి అల్పాహార దుకాణాల్లో ఎక్స్‌ట్రా చెట్నీలు, సాంబారు అందించేలా నిర్వాహకులతో మాట్లాడారు.

**2 కంచం తెచ్చుకో.. వస్త్ర సంచి పుచ్చుకో..:** శుభకార్యాలు.. ఉత్సవాల్లో భోజనాలకు ఎక్కువగా ప్లాస్టిక్ పేపర్లు, ప్లేట్లు, గ్లాసులు వాడుతుంటారు. దీనివల్ల కలిగే అనర్థాలు వివరిస్తూ 'కంచం తెచ్చుకో.. వస్త్ర సంచి పుచ్చుకో' పేరుతో ఈ శుభకార్యాలకు స్టీల్ కంచాలు, స్టీల్ గ్లాసులు తెచ్చుకుని భోజనాలకు హాజరయ్యే వారికి రూ.50 విలువ చేసే వస్త్ర సంచులు బహుమతిగా అందిస్తున్నారు.



మాంస దుకాణాల వద్ద 'బాక్సు ఛాలెంజ్'

**3 మొక్క నాటండి.. ప్రకృతిని కాపాడండి..:** జన్మదినం, పెళ్లిరోజు, ఇతర శుభకార్యాల్లో ప్లాస్టిక్ బహుమతులకు బదులు పూలు, పండ్ల మొక్కలు పంపిణీ చేయాలని అవగాహన కల్పిస్తున్నారు. అలాగే మిద్దెతోటలు పెంచే వారికి ప్రోత్సాహం అందిస్తున్నారు. వారికి అవసరమైన విత్తనాలు, మొక్కలు ఉచితంగా సరఫరా చేస్తున్నారు.

**4 కిచెన్ గార్డెన్..:** పాఠశాలల్లో పొలంబడి పేరుతో కిచెన్ గార్డెన్ గురించి అవగాహన కల్పిస్తున్నారు. విద్యార్థులకు విత్తన బంతుల తయారీ నేర్పిస్తున్నారు. పాఠశాలల్లోని ఖాళీ ప్రదేశాల్లో వంగ, టమాటా, చిక్కుడు, బీర, ఆకుకూరలు వంటి విత్తనాలను నాటిస్తూ.. సంరక్షణ బాధ్యతలను విద్యార్థులకే అప్పగిస్తున్నారు.

**5 వర్షపు నీరు ఒడిసిపట్టు..:** 'వర్షపు నీరు ఒడిసిపట్టు' కార్యక్రమంతో పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో సొంత నిధులతో ఇంకుడుగుంతలు తీసే కార్యక్రమం చేపట్టారు. కొత్తగా ఇళ్ల నిర్మాణాలు చేపట్టే యజమానులు ఇంకుడు గుంతలు తీసేలా ప్రోత్సహిస్తున్నారు. తద్వారా భూగర్భ జలాలు పెరిగేలా చర్యలు తీసుకుంటున్నారు.

**పొలంబడి**

# పొలంబడి పంటతో వంట

20-03-2026: గోపాలపట్నం బాలికోన్నత పాఠశాలలో ఇటీవల పొలంబడి కార్యక్రమంలో పండించిన ఆకుకూరలు స్కూల్ వంటలో ఉపయోగించడం జరిగింది.








పొలంబడి

# పొలంబడి పంటతో వంట




24-03-2026: ఫౌండేషన్ ఆధ్వర్యంలో జనవరి నెలలో గోపాలపట్నం బాలికోన్నత పాఠశాలలో నిర్వహించిన పొలంబడి కార్యక్రమంలో ఆకుకూరలలో తోటకూర ఈ రోజు రెండవ సారి ఎక్కువ మొత్తంలో కోసి మద్యాన్న భోజన పథకంలో వాడడం జరిగింది. విద్యార్థినులు వారు స్వంతంగా పండించిన పంటను వారి చేతులతోనే మద్యాన్న భోజన పథకంలో వాడటం ఎంతో సంతృప్తి ఇచ్చినట్లు విద్యార్థినులు (గ్రీన్ సోల్జర్స్) తెలిపారు.
ఎంతో శ్రద్ధతో రోజూ నీరుపోసి పెంచుతున్న విధానం అభినందనీయం.










**పర్యావరణం**

# గోపాలపట్నం జిల్లా పరిషత్ పాఠశాల నుండి వాడిన పెన్నులు సేకరణ



11-03-2026: ఈ రోజు గోపాలపట్నం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో పెన్ డ్రాప్ బాక్స్ లు నిండిపోవడంతో ఈ రోజు వాటిని సేకరించడం జరిగింది. ఈ పాఠశాల నుండి ఇంత వరకు నాలుగు దఫాలుగా పెన్నులు సేకరించడం జరిగింది.






# పర్యావరణం



## వివిధ పాఠశాలల నుండి వాడిన పెన్నులు సేకరణ









18-03-2026: ఈ రోజు పి ఎం శ్రీ కేవీ మల్కాపురం, పి ఎం శ్రీ కేవీ - 1& 2 నౌసేనాబాగ్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యల్లపువానిపాలెం, తదితర స్కూల్స్ నుండి విద్యార్థులు వాడేసిన పెన్నులు సేకరించడం జరిగింది. ఈకార్యక్రమంలో అందుబాటులో ఉన్న జేడీ గ్రూప్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

**పర్యావరణం**

# శ్రీహరిపురం జీవీఎంసీ ఉన్నత పాఠశాల నుండి వాడిన పెన్నుల సేకరణ







24-03-2026

ఈ రోజు శ్రీహరిపురం జీవీఎంసీ ఉన్నత పాఠశాల, పీఎం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మల్కాపురం ఇరు పాఠశాలలో పెన్ డ్రాప్ బాక్స్ ల నుండి పెన్నులు సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అందుబాటులో ఉన్న జేడీ గ్రూప్ సభ్యులు పాల్గొనడం జరిగింది.



పర్యావరణం

# గాజువాక చైతన్య డిగ్రీ & పీజీ కాలేజి నుండి వాడిన పెన్నుల సేకరణ







26-03-2026
ఈ రోజు గాజువాక చైతన్య డిగ్రీ & పీజీ కాలేజి విద్యార్థులు డ్రాప్ బాక్స్ లో వేసిన పెన్నులను ఫౌండేషన్ సభ్యులు సేకరించడం జరిగింది.






# వి ఎం ఆర్ డి ఏ సెంట్రల్ పార్క్ లోపల ఘనంగా అంతర్జాతీయ పిచ్చుకల దినోత్సవం

20-03-2026: ఈ రోజు సిబిఐ మాజీ జేడీ శ్రీ వి వి లక్ష్మీనారాయణ గారి పిలుపు మేరకు జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ పిచ్చుకల దినోత్సవం సందర్భంగా వి ఎం ఆర్ డి ఏ సెంట్రల్ పార్క్ (ఆర్ టి సి కాంప్లెక్స్ దగ్గర) లోపల పిచ్చుకలకు వరి కంకులు, పిచ్చుక గూళ్ళు, నీటి తొట్టెలతో పాటు ప్రత్యేకంగా తయారు చేసిన పిచ్చుకల గూడు పార్క్ లోపల చెట్లకు కట్టడం జరిగింది. అంతరించి పోతున్న పిచ్చుకలను రక్షించాలని ప్రతి ఒక్కరూ తమ ఇంటి ఆవరణలో పక్షులకు ఆవాసాలు,నీటి తొట్టెలు ఏర్పాటు చేయాలని పర్యావరణ పరిరక్షణలో పిచ్చుకల పాత్ర చాలా కీలకమని వాటిని రక్షించడంలో ప్రతీ ఒక్కరి బాధ్యతగా మెలగాలని ఈ సందర్భంగా వక్తలు కోరారు. ఈ కార్యక్రమంలో పిఏసి చైర్మన్ శ్రీ పోప్పపు నాగేశ్వరరావు గారు, జేడీ ఫౌండేషన్ సభ్యులు పార్క్ సిబ్బంది పాల్గొన్నారు.









**పర్యావరణం**

# వి ఎం ఆర్ డి ఏ సెంట్రల్ పార్క్ లోపల ఘనంగా అంతర్జాతీయ పిచ్చుకల దినోత్సవం











RNI No APTEL : 2019/79219

**స్వర్ణ విశాఖ**

SWARNA VISAKHA

ప్రతిఅక్షరం...ప్రజాపక్షం

Telugu Samaachaara Varthaa Patrika

Editor, S.Venkat Surya,(B.com) Cell -9849353939

జేడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వి ఎం ఆర్ డి ఏ సెంట్రల్ పార్కులో

## ఘనంగా అంతర్జాతీయ పిచ్చుకల దినోత్సవం

విశాఖపట్నం ,స్వర్ణ విశాఖ న్యూస్:సిటిజ మాజీ జేడీ వి వి లక్ష్మీనారాయణ పిలుపు మేరకు జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ పిచ్చుకల దినోత్సవం సందర్భంగా వి ఎం ఆర్ డి ఏ సెంట్రల్ పార్క్ (ఆర్ టి సి కాంప్లెక్స్ దగ్గర) లోపల పిచ్చుకలకు వరి కంకులు, పిచ్చుక గూళ్ళు, నీటి తొట్టిలతో పాటు ప్రత్యేకంగా తయారు చేసిన పిచ్చుకల గూడు పార్క్ లోపల చెట్లకు కట్టడం జరిగింది, అంతరించి పోతున్న పిచ్చుకలను రక్షించాలని ప్రతిఒక్కరూ తమ ఇంటి ఆవరణలో పక్షులకు ఆవాసాలు,నీటి తొట్టిలు ఏర్పాటు చేయాలని పర్యావరణ పరిరక్షణలో పిచ్చుకల పాత్ర చాలా కీలకమని వాటిని రక్షించడంలో ప్రతీ ఒక్కరి బాధ్యతగా మెలగాలని ఈసందర్భంగా వక్తలు కోరారు ఈకార్యక్రమంలో పి ఏ సి వైర్మన్ పొప్పుపు నాగేశ్వరరావు గారు,జేడీ ఫౌండేషన్ సభ్యులు పార్క్ సిబ్బంది పాల్గొన్నారు.



**ఆంధ్రప్రభ**

## విశాఖ సెంట్రల్ పార్కులో జాతీయ పిచ్చుకల దినోత్సవం

**పెరవలి, ఆంధ్రప్రభ :**

విశాఖ మహానగరంలోని సెంట్రల్ పార్కులో జాతీయ పిచ్చుకల దినోత్సవాన్ని జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించనిట్లు ఫౌండేషన్ అన్నవరప్పాడు శాఖ కన్వీనర్ పొప్పొప్పు వెంకటనాగేశ్వరరావు (అబ్బులు) తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ సెంట్రల్ బీచ్‌లో అక్కడున్న చెట్లకు పిచ్చుక గూళ్ళను తగిలించి వరి కంకులను వేలాడ దీసి నీరు, చిరు ధాన్యాలు వంటివి వాటికి ఆహారంగా ఏర్పాటు చేసినట్లు వివరించారు. కొందరికి వరి కంకులు, పిచ్చుకల ఆహారం పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం రేడియేషన్ కారణంగా పిచ్చుకలు మృతి చెందుతున్నాయని, వాటిని పరిరక్షించుకోవలసిన బాధ్యత ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా పిచ్చుకలను ఆదరించి కాపాడాలని అందుకోసం గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్ళ పెరట్లో, ఖాళీ ప్రదేశాల్లో చెట్లకు పిచ్చుక గూళ్ళను తగిలించి ప్రస్తుతం ఎండాకాలం రావడంతో ఆహారం, నీరు ఏర్పాటు చేయాలని కోరారు. భవనాల సన్ సైడ్‌పై పిచ్చుకలు నివాసం ఉండటానికి నీరు, ఆహారం అందించి, కాపాడవలసిన బాధ్యత పొప్పొప్పు వెంకట నాగేశ్వరరావు పేర్కొన్నారు. జేడీ ఫౌండేషన్ వివిధ ప్రాంతాల సభ్యులు, సలాది కృష్ణయ్య, ఆదివ్, భూషణం మాస్టారు, కారుమూరి రామకృష్ణ, కాశీరత్నం మహిళలు, పార్కు సిబ్బంది పాల్గొన్నారు.

22/03/2026 | East Godawari | Page : 16
Source : https://epaper.prabhanews.com

**పర్యావరణం**

# మొక్కలకు నీటి సంరక్షణ ఏర్పాటు




17-02-2026: వేసవి నేపథ్యంలో స్థానిక గోపాలపట్నం BRTS రోడ్డు మార్గం మధ్యలో వేసిన కొన్ని మొక్కలకు ఈ రోజు జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నీటి సంరక్షణ ఏర్పాటు చేయడం జరిగింది. ప్లాస్టిక్ బాటిల్ కట్ చేసి భూమిలో దానిని చిత్రంలో చూపిన విధంగా ఏర్పాటు చేయడం వలన నీరు వృథా కాకుండా మొక్క వేరు దగ్గరకు నీరు నేరుగా చేరడం వలన మొక్క ఏపుగా పెరగడం జరుగును. త్వరలో మిగిలిన మొక్కలకు కూడా ఇదే విధంగా ఏర్పాటు చేయవలసి ఉన్నది. గతంలో చంద్రానగర్ గ్రౌండ్లో వేసిన మొక్కలకు ఏర్పాటు చేయడం విదితమే.





PRGI.NO.APTEL/25/A5332

**భారత్ స్పందన**

BHARATH SPONDANA Telugu Weekly — తెలుగు వార పత్రిక

## మొక్కల సంరక్షణలో జేడీ ఫౌండేషన్ వినూత్న

## ముందడుగు:బిఆర్టీఎస్ రోడ్డులో 'డ్రిప్' పద్ధతిలో నీటి సరఫరా



గోపాలపట్నం(భారత్ స్పందన):పర్యావరణ పరిరక్షణ అంటే కేవలం మొక్కలు నాటడమే కాదు, వాటిని వృక్షాలుగా మార్చే వరకు బాధ్యతగా కాపాడుకోవడమేనని గోపాలపట్నం జేడీ ఫౌండేషన్ మరోసారి నిరూపించింది. పెరుగుతున్న ఎండల తీవ్రత దృష్ట్యా, మొక్కలు ఎండిపోకుండా కాపాడుకోవడానికి ఫౌండేషన్ సభ్యులు బుధవారం ఒక వినూత్నమైన 'నీటి సంరక్షణ' కార్యక్రమాన్ని చేపట్టారు.వేర్లకే నీరు వృథాకు అడ్డుకట్ట స్థానిక గోపాలపట్నం బిఆర్టీఎస్ రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్లలో నాటిన మొక్కలకు ఫౌండేషన్ ప్రతినిధులు నీటి వసతి కల్పించారు. ఈ సందర్భంగా పాత ప్లాస్టిక్ బాటిళ్లను కట్ చేసి, వాటిని మొక్కల మొదళ్ల వద్ద భూమిలో అమర్చారు.ఈ పద్ధతి ద్వారా నీరు పక్కకు పోయి వృథా కాకుండా, నేరుగా మొక్క వేరు భాగంలోకి వెళ్తుంది.తక్కువ నీటితో మొక్క ఎక్కువ కాలం తేమను కలిగి ఉండి, ఏపుగా పెరగడానికి ఇది ఎంతో దోహదపడుతుంది.గత విజయాల స్ఫూర్తితో..గతంలో 89 వ వార్డు చంద్రానగర్ గ్రౌండ్‌లో కూడా ఇదే తరహాలో మొక్కలకు నీటి వసతి కల్పించి సత్ఫలితాలు సాధించామని ఫౌండేషన్ సభ్యులు గుర్తుచేశారు. ఆ విజయవంతమైన అనుభవంతోనే ఇప్పుడు బిఆర్టీఎస్ రోడ్డులోని మొక్కలకు ఈ ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. త్వరలోనే ఈ మార్గంలోని మిగిలిన అన్ని మొక్కలకు కూడా బాటిళ్లను అమర్చి సంరక్షిస్తామని వారు పేర్కొన్నారు.బాధ్యతగా మెలగాలని పిలుపు"వేసవి కాలంలో మూగజీవాలకు దాహార్తిని తీర్చడంతో పాటు, మనకు ప్రాణవాయువునిచ్చే మొక్కలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉంది. ప్రకృతిని ప్రేమిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం అంటూ జేడీ ఫౌండేషన్ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పాల్గొని మొక్కలకు నీరు పోస్తూ తమ సామాజిక బాధ్యతను చాటుకున్నారు.

**సాక్షి**

## మొక్కల సంరక్షణ అందరి బాధ్యత



నీరు వృథా కాకుండా చెట్టు వేళ్లకు చేరేవిధంగా నీరు పోస్తున్న సభ్యులు

గోపాలపట్నం: మొక్కలను నాటడంతో పాటు వాటి సంరక్షణనూ బాధ్యతగా చేపట్టాలని గోపాల పట్నం జేడీ ఫౌండేషన్ సభ్యులు పేర్కొన్నారు. చంద్రనగర్ గ్రౌండ్‌లో, బీఆర్‌టీఎస్ రోడ్డు పక్కన వేసిన మొక్కలకు వారు ప్రత్యేక పద్ధతిలో నీరు పెట్టారు. రానున్న వేసవి కాలంలో మొక్కలకు సమృద్ధిగా నీరు అందించే వినూత్న ప్రక్రియకు వారు శ్రీకారం చుట్టారు. నీరు వృథా కాకుండా వేళ్లకు నేరుగా నీరు చేరే విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. చెట్టు మొదలు వద్ద చిన్న గొయ్యి తవ్వి ప్లాస్టిక్ బాటిల్ ఏర్పాటు చేశారు. దానిలో రాళ్లు, మట్టి వేసి నింపారు ఈ సీసాలో నీరు పోస్తే నీరు వృథా కాకుండా చెట్టు మొదట్లో నుంచి వేళ్లకు చేరుతుందని ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. ప్రతీ ఒక్కరూ ఈ పద్ధతిలో మొక్కలకు నీరు పెట్టాలని కోరారు. రోడ్డు పక్కన ఉన్న చెట్లను స్వీయ దత్తత చేసుకోవాలని కోరారు. ప్లాస్టిక్‌ను నిషేధించి వస్త్ర సంచులను వాడాలని సూచించారు. కార్యక్రమంలో జేడీ ఫౌండేషన్ [illegible]

## పర్యావరణం




# హరిత సంఘం సమావేశం

27-03-2026: ఈ రోజు విశాలాక్షినగర్ బివికె కాలేజ్ ఆవరణలో జరిగిన జేడీ ఫౌండేషన్ & విశాఖ మహానగర పర్యావరణ గతివిధి ఆధ్వర్యంలో జరిగిన హరిత సంఘం సమావేశంలో పర్యావరణ పరిరక్షణ కొరకు ఎన్ జి ఓ లు చేస్తున్న కృషి అభినందనీయం అని వక్తలు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ శ్రీ శోభన్ ప్రకాష్ గారు, విశాఖ పోర్ట్ ట్రస్ట్ హార్టీ కల్చర్ డిపార్ట్మెంట్ కే. భాస్కరరావు గారు, ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు కే వెంకటేశ్వరరావు గారు, విశాఖ పర్యావరణ గతివిధి సంయోజక్ రంగాచార్యులు గారు, జేడీ గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.







# పర్యావరణం

# హరిత సంఘం సమావేశం









PRGI.NO.APTEL/25/A5332

భారత్ స్పందన

ఎడిటర్: కోట్యడ శ్రీనివాస్

సెల్ : 8333936819, 7013884229

విలేకరులు కావాలి

## పర్యావరణ పరిరక్షణలో స్వచ్ఛంద సంస్థల కృషి అభినందనీయం

### విశాలాక్షినగర్ బి.వి.కె. కళాశాలలో ఘనంగా జరిగిన 'హరిత సంఘం' సమావేశం






విశాఖపట్నం, మార్చి 28(**భారత్ స్పందన**):
పర్యావరణాన్ని కాపాడుకోవడంలో స్వచ్ఛంద సంస్థలు పోషిస్తున్న పాత్ర వెలకట్టలేనిదని,వారి నిరంతర కృషి సమాజానికి ఎంతో స్ఫూర్తిదాయకమని పలువురు ప్రముఖులు కొనియాడారు.శనివారం విశాలాక్షినగర్‌లోని బి.వి.కె.కళాశాల ఆవరణలో జేడీ ఫౌండేషన్ మరియు విశాఖ మహానగర పర్యావరణ గతివిధి సంయుక్త ఆధ్వర్యంలో'హరిత సంఘం'సమావేశం నిర్వహించబడింది.సమిష్టి కృషితోనే పచ్చని విశాఖ సాధ్యం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ శోభన్ ప్రకాష్, విశాఖ పోర్ట్ ట్రస్ట్ హార్టీకల్చర్ విభాగం అధికారి కె.భాస్కరరావు, మరియు ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు కె.వెంకటేశ్వరరావు ప్రసంగించారు.పెరుగుతున్న కాలుష్యం,వాతావరణ మార్పుల నేపథ్యంలో ప్రకృతిని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ఎన్జీవోలు కేవలం ప్రచారానికే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో మొక్కలు నాటడం,పర్యావరణ అవగాహన కల్పించడం వంటి పనులు చేయడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు విశాఖ పర్యావరణ గతివిధి సంయోజక్రం గాచార్యులు మాట్లాడుతూ.
పర్యావరణ పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జేడీ గ్రూప్ సభ్యులు, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మరియు పర్యావరణ ప్రేమికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పర్యావరణ హితమైన జీవనశైలిని అలవర్చుకోవాలని, ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.












Vision.

The primary aim of bringing a change in the lives of the people with those who can contribute apart from identifying and committed towards possible development goals

Mission.

The precise goal in bringing together like-minded souls. connecting bright spots and recognize social initiatives. so that together we can make this world a better place .

**FOR DONATION**

SCAN & PAY WITH ANY UPI APP

# TOGETHER WE CAN TRANSFORM

**ALL DONATIONS TO JD FOUNDATION ARE EXEMPTED TAX UNDER 80G**


Address.
201. Sravanthi Apartments
MLA Colony Road 12. Banjara Hills
Hyderabad 500034
Mobile. +91 95819 33369
Email. info@jdfoundation.in


Join for Development
Bringing like minded together..!

JD Foundation Bank Account
Account No 918020069831801
AXIS BANK. MLA Colony
Hyderabad
IFSC Cod. UTIB0003774

/www.fb.com/jdfoundationhyd www.jdfoundation.in